





31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 12 మార్చి 2026 పేజీలు : 8


### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను

## పకడ్బందీగా అమలు చేయాలి



- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలి
- జగిత్యాల జిల్లాలో సాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కృషి
- తండాలు, గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యానికి ప్రత్యేక నిధులు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11:** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు అధికారులు భాగస్వామ్యం కావాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, -2లో



# 'ఎగ్' మతులు లేక...!

- నాడు వెరీగుడ్.. నేడు వెరీ బ్యాడ్
- ఈ ఏడాది ఎగ్ రూ.6.95కు చేరి రికార్డు
- ప్రస్తుతం రూ.4.25 కు పడిన ధర
- రూ.3.55 కే ట్రేడర్లు కొనుగోలు
- యుద్ధంతో నిలిచిన ఎగుమతులు
- రైతుల వద్ద పేరుకున్న నిల్వలు
- భారీగా నష్టపోతున్న ఎగ్ రైతాంగం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (11):** కోడిగుడ్డు ధర పడిపోయింది. ఇజ్రాయెల్ (పశ్చిమా సియా), ఇరాన్ - అమెరికా యుద్ధం దెబ్బకు గుడ్డు ఎగుమతులకు బ్రేక్ పడింది. ఈ క్రమంలో గుడ్ల నిల్వలు పెరిగి రేటు సగానికి తగ్గింది. నిన్న మెన్నటి వరకు రికార్డు సృష్టించిన గుడ్డు ధర నేడు రైతు కళ్లల్లో కన్నీళ్లు రప్పిస్తోంది. గత సీజన్‌లో నెక్ ధర రూ.6.95 పైసలకు చేరి రికార్డు సృష్టించడంతో రైతులు ఆనందపడ్డారు. అయితే ఇదంతా 15 రోజులకే పరిమితం కావడం.. ప్రస్తుతం భారీగా దిగజారడంతో రైతులు గుడ్లు తేలేస్తు న్నారు. ఒక వైపు యుద్ధ మేఘాలు, మరో వైపు రంజాన్ ఉపవాసాలతో అటు గుడ్ల ఎగుమతులకు ఆటకం కలగడం తో వినియోగం తగ్గి గుడ్డు ధర పతనావస్థకు చేరుకుంది. వారం రోజుల్లో పేపర్ ధర రూ.4.25 పైసలు ఉన్నప్పటికీ ట్రేడర్లు మాత్రం రూ.3.80 నుండి 3: 55 పైసలకే గుడ్లు కొనుగోలు చేశారు. పేపరు ధర ప్రకారం కమిషన్ పోను రైతుకు రూ.4లు రావాల్సి ఉండగా మరో 20 పైసలు నష్టపోతున్నామని రైతులంటున్నా రు. ఇప్పటికే ఉన్న ధరతో నష్టాల పాలవుతున్నామని రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యం లో మరో ఇరవై పైసలు తగ్గించి ట్రేడర్లు కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోతున్నారు.



**పెరుగుతున్న గుడ్ల నిల్వలు..**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గతంలో రోజుకు కోటి గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో సుమారు 8 లక్షల వరకు లేయర్ పౌల్ట్రీ ఫారం కోళ్లను పెంచుతున్నారు. వీటి ద్వారా 7 లక్షల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఇక్కడ ఉత్పత్తి అయ్యే గుడ్లు మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్ ఓరిస్సా -2లో

### వడ్డెర కార్పొరేషన్‌కు బడ్జెట్లో

## ప్రత్యేక నిధులు కేటాయించాలి

**ముఖ్యమంత్రికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11 :** రాష్ట్రంలోని కుల వృత్తుల కార్పొరేషన్ల ద్వారా కులవృత్తులను ప్రోత్సహించేందుకు వడ్డెర సామాజిక వర్గానికి రాబోయే బడ్జెట్లో ప్రత్యేకంగా నిధుల కేటాయింపు చర్యలు చేపట్టాలని బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో వెనకడిన కులాలకు, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా తోడ్పాటునం దిం చడంతోపాటు స్వయం ఉపాధి కల్పిస్తూ, కులవృత్తులను ప్రోత్సహించా లనే సంకల్పంతో ఏర్పాటు చేసిన వివిధ కుల వృత్తుల కార్పోరేషన్లకు నిధుల కేటా యింపు చేపట్టకపోవడంతో కార్పొరేషన్ల ఏర్పాటు లక్ష్యం ఆశించిన మేరకు సాధించలేకపోతున్నామన్నారు. వెనకబ డిన కులాలకు కుల వృత్తులు జీవనా ధారంగా కావడంతోపాటుపాటు స్వయం ఉపాధి పొందుతూ, కులవృత్తులు సంస్కృతి, -2లో



## పదవతరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 11.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు సామల రాజయ్య, లక్ష్మీదంపతులు బుధవారం పరీక్ష ప్యాడ్ తోపాటు 4 పెన్నులు పంపిణీచేసి ఉదారత చాటుకున్నారు. భయం వీడి పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించా లని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 11:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామ పరిధిలోని కొత్తపల్లె నిరుపేద కుటుంబానికి చెందిన అవునూ రి రమేష్ ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడ్డ ప్రమాదంలో మృతిచెందగా కొత్త పల్లె కు చెందిన యువత ఆధ్వర్యంలో 13 వేల నగదు ప్రోగుచేసి గ్రామ ఉపసర్పంచ్ యాగండ్ల గంగయ్య చేతుల మీదుగా బుధవారం మృతుని కుటుం బానికి అందజేసి ఉదారత చాటుకు న్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

## వడ్డెర కార్పొరేషన్‌కు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలి

**మొదటి పేజీ తరువాయి....** సంప్రదాయాలతో ముడిపడి ఉండడంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో కుల వృత్తులు విడదీయరాని అనుబంధాలు పెనవేసుకున్నాయని అ న్నారు. కులవృత్తుల కార్పొరేషన్ల ద్వారా వెనకబడిన వర్గాల కులవృత్తుల సంరక్షణ తోపాటు, ఆధునిక సాంకేతికతను అందించేందుకు నైపుణ్య శిక్షణ ఇస్తూ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ, సామాజిక సమానత్వం సాధించేందుకు కార్పొరేషన్లు దోహదపడుతాయని పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణ రంగం ఒడ్డెర కులస్తులపై ఆధారపడి ఉన్నదన్నారు. ఒడ్డెర కులస్తులు శ్రమకు ప్రతిరూపకంగా, ఆడ, మగ అనే తారతమ్యాలు లేకుండ, కుటుంబ సభ్యులందరు కూడా భవన నిర్మాణ రంగంతోపాటు, ఇతర ఏవిధమైన నిర్మాణాలు అయిన చెక్ డ్యామ్,బ్రిడ్జ్, రోడ్లు, చెరువులు, కుంటల నిర్మాణం, ఏవిధమైన నిర్మాణమైన ఒడ్డెర కులస్తుల శ్రమయే ప్రధానమన్నారు. అటువంటి ఒడ్డెర కులస్తులకు ప్రతి గ్రామస్థాయిలో మరియు పట్టణాలలో కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి, సొసైటీ ద్వారా వారికి ఆర్థిక సహకారం అందించి, తెలంగాణ రాష్ట్రంలోని వెనకబడిన కులాలకు ఉపాధినిస్తున్న కుల వృత్తులను ప్రోత్సహిస్తూ, ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందజేస్తూ, కుల వృత్తులను కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో వారికి రాయితీపై టిప్పర్, బ్లేడ్, ట్రాలీ ట్రాక్టర్ల తోపాటు భారీ యంత్ర సామాగ్రిని అందించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని కుల వృత్తుల కార్పొరేషన్ల ద్వారా కులవృత్తులను ప్రోత్సహించేందుకు వెనకబడిన కులాలను ప్రోత్సహించుటలో భాగంగా వడ్డెర సామాజిక వర్గానికి రాబోయే బడ్జెట్లో లో ప్రత్యేకంగా నిధుల కేటాయింపు చర్యలు చేపట్టాలని బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

# “ఎగ్” మతులు లేక...!

**మొదటి పేజీ తరువాయి...** తదితర రాష్ట్రా లకు ఎగుమతి చేస్తున్నారు.మిగిలిన గుడ్లు మన రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ ఎగుమతి చేసి అక్కడ ఉన్న పోర్టు ద్వారా దుబాయ్ గల్ఫ్ దేశాలకు రవాణా చేస్తుంటారు. ప్రతి రోజూ ఉమ్మడి జిల్లా నుండి కోడిగుడ్లను ఎగుమతి చేస్తారు. అయితే ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే పరిస్థితులలేక గుడ్డు ధర పడిపోయింది.యుద్ధవాతావరణం కారణంగా ఈ నెల ఐదో తేదీ నుంచి గుడ్ల ధరలు పడిపోతున్నాయి.

**లబో దిబో అంటున్న పౌల్ట్రీ రైతులు..**

నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ(నెక్) ధరల ప్రకారం నవంబరులో రూ.5.80 వద్ద మొదలు కాగా అత్యధికంగా రూ.6.50కి చేరుకుంది. డిసెంబర్ నెలలో రూ.6.35 వద్ద ప్రారంభమై.. ఒక్కో గుడ్డు రూ.6.75 నుంచి రూ.7 వరకు ధర ఉంది. బహిరంగ మార్కెట్లో దుకాణ యజమానులు రూ.8 వరకు అంటే రూపాయి 'ఎగ్'స్ట్రా బాదుడు బాదేశారు. పౌల్ట్రీ వ్యాపారులు అధి కంగా ఉండే జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లో మూడు నెలల అనంతరం గుడ్డు ధర అమాంతంగా పడిపోవడంతో పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. గుడ్ల ధరలు తగ్గినా బహిరంగ మార్కెట్లో పాత ధరల్లోనే విక్రయిస్తూ వినియోగదారుల జేబుకు చిల్లులు పెడుతున్నారు.

**వ్యాపారం బాగోక...**

ప్రస్తుతం పౌల్ట్రి రైతుల వ్యాపారం ఆందోళన కలిగిస్తోంది.గుడ్డు ఉత్పత్తికి సుమారుగా రూ.5.50 పైసల వరకు ఖర్చవుతుందని.. సాధారణంగా లక్ష కోళ్ళు ఉన్న ఫారంలో గుడ్లు దిగుబడి 85 వేల వరకు వచ్చేది.. ఇటీవల అనేక వ్యాధులు రావడంతో దిగుబడి 70 వేలకు పడిపోయిందని రైతులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో కేవలం ధర వ్యత్యాసంతోనే లక్ష కోళ్లు ఉన్న ఫారంలో రోజుకు 1.20 లక్షల నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వేవవి కావడంతో కోళ్ల ఫారం నిర్వహణకు ఖర్చులు అధికం కావడమే కాకుండా కోళ్ల మరణాలు పెరిగే అవకాశం ఉందని దీంతో నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం రాయితీలు కల్పించి పౌల్ట్రి రైతు లను ఆదుకోవాలని కోరుతున్నారు.

### ఎగుమతులు లేక గుడ్లు పేరుకు పోతున్నాయి



పౌల్ట్రి పరిశ్రమ లో లేయర్ కోళ్ల పెంపకం చాల క్రిటికల్ గా ఉంది. గుడ్లు ఎగుమతి కాకపోవటం తో షెడ్డు లోనే లక్షల గుడ్ల ను నిల్వ చేయటం జరుగుతుంది. యుద్ధం కారణం గా పరిశ్రమ పైన పెను ప్రభావం చుపింది.

**-మహ్మద్ జుభీర్ పౌల్ట్రీ రైతు**

### పెరిన దాన ఖర్చులు



లేయర్ పరిశ్రమ లో గుడ్డు రావడం కోసం ఖర్చులు విపరితంగా పెరిగాయి.దాన కోసం మెక్కజోన్న,సోయబిన్ తదితర మిశ్రమాన్ని కోనుగోలు చేసెందుకు పెట్టుబడులు పెరిగాయి. గుడ్డు తయారు చేసెందుకు ఖర్చు లు అదికం అయ్యాయి.

**-అంకతి రాజన్న పౌల్ట్రీ రైతు**

### ప్రభుత్వం పౌల్ట్రీ రైతులకు రాయితి ఇవ్వాలి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రైతులకు రాయితీలు ఇచ్చి చిన్న పరిశ్రమలకు సహకారాన్ని అందించాలి. ప్రస్తుతం పౌల్ట్రీ రైతులు కోట్ల రుపాయలు బ్యాంకు లోన్ ల ద్వారా పరిశ్రమలను ఎర్పాటు చేసుకోవటం జరిగింది. గుడ్ల ఎగుమతి, రాష్ట్రంలో విక్రయాల కోసం ఆలోచన లు చేసి పౌల్ట్రీ పరిశ్రమ ను కాపాడాలి. **-గుజ్జె గంగాధర్ పౌల్ట్రీ రైతు**

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్ లో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లాస్థాయి అధికారులు, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, మెట్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ లింబాద్రి, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత, రాయికల్ మున్సిపల్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు,సర్పంచులు, వివిధ స్థాయిల అధికారులు, వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరు తమ బాధ్యత గుర్తించుకొని 10 అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యంగా పెండింగ్ ఫైళ్ళు మరియు క్లియరెన్స్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈవిషయంలో జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలని సూచించారు. అలాగే పరిశుభ్రత పారిశుద్ధ నిర్వహణ వీధి దీపాలు త్రాగునీటి సౌకర్యం వంటి అంశాలపై ఎన్నికైన గ్రామ మరియు పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని ఇందులో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయాలని మరియు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకొని ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామ మరియు పట్టణ స్థానిక సంస్థలకు కొత్తగా వచ్చిన ఎన్నికైన సర్పంచులు వార్డు కౌన్సిలర్లు ప్రజల అవసరాలను గుర్తించాలని కోరారు. ఇందుకు అవసరమైన నిధులు తీసుకురావడానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు బాధ్యతగా మెలగాలని ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ఇందులో పేర్కొన్న పది అంశాల అమలుకు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు నిధుల కోరత లేకుండా చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కోరినట్లు తెలిపారు. గతంలో పుష్కరాలు జరిగిన సమయంలో అప్పటి ప్రభుత్వం ముందస్తుగా నిర్ణయాలు తీసుకోకపోవడంతో పుష్కరాల సమయంలో భక్తులు ఇబ్బంది పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2027 గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం ముందుగానే పనులు పూర్తి అయ్యే విధంగా ప్రణాళికా ప్రకారం అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటుందని వివరించారు. జగిత్యాల జిల్లా సాగునీటి రంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి సమస్యల పరిష్కారానికి మరియు అత్యధిక నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. గిరిజన సంక్షేమ మంత్రిగా జగిత్యాల జిల్లాలో అన్ని గిరిజన గ్రామాలు, తండాలకు రవాణా సౌకర్యం కోసం నిధుల మంజూరికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని తెలిపారు. ఇందుకు అవసరమైన అంచనాలు, ప్రతిపాదనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగిత్యాల సమీపంలో చలిగల్ గ్రామంలోని భూముల్లో కేంద్రీయ విద్యాలయం లేదా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. రానున్న మూడు సంవత్సరాలు అన్ని గ్రామాల్లో మరియు పట్టణాల్లో ప్రజలకు కావలసిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని సంక్షేమ శాఖ మంత్రి వివరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సామాజిక బాధ్యతతో పనిచేయాలని కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల్లో భాగంగా ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు అధికారులందరూ ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కోరారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కోరారు. జిల్లా అభివృద్ధికి అందరూ ప్రజాప్రతినిధులు చేయాలని కోరారు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చేయాలని, కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు హక్కులు, బాధ్యత తెలుసుకోవాలని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులపై

## గల్ఫ్‌లో అనారోగ్యంతో మృతి చెందిన కోరుట్ల యువకుడు అబ్దుల్ రహమాన్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మార్చి 11:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని మోమిన్‌పురకు చెందిన అబ్దుల్ రహేమాన్ (21) గల్ఫ్ దేశమైన దుబాయ్ లో అనారోగ్యంతో మృతి చెందాడు. అబ్దుల్ రహేమాన్ తండ్రి కీర్తిశేషులు ఫక్రుద్దీన్. పేదరికంతో కుటుంబాన్ని పోషించేందుకు గత సంవత్సరం ఉపాధి కోసం దుబాయ్‌కు వెళ్లిన అబ్దుల్ రహేమాన్ కొద్ది రోజుల క్రితం తీవ్ర అనారో గ్యానికి గురయ్యాడు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల మార్చి 7న మృతి చెందాడు. మంగళవారం దుబాయ్‌లోనే ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి తల్లి షఫాత్ బేగం తన కుమారుడిపైనే ఆధారపడి జీవనం సాగించేది. కుమారుడు మృతి చెందిన వార్త తెలుసుకున్న వెంటనే ఆమె బోరున విలపించింది. ప్రస్తుతం ఆమెను ఆదుకునే వారు ఎవరూ లేక తీవ్ర దుఃఖంలో ఉంది. ఇక్కడ పని లేక గల్ఫ్ దేశానికి వెళ్లి నా తల్లిని పోషించుకుంటాను ఆమెను బాగా చూసుకుంటాను అనే ఆశతో వెళ్లిన నా కుమారుడు ఇలా అకాల మరణం చెందడం చాలా బాధగా ఉందని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. అబ్దుల్ రహేమాన్ లాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని ఆమె కన్నీటి పర్యంతమైంది. ఈ నేపథ్యంలో మృతుడి తల్లి షఫాత్ బేగంకు భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆమె జీవనానికి ఒక మార్గం చూపాలని కోరుట్ల పట్టణ వాసులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి ఎండపల్లి మార్చ్ 11:** ఎండపల్లి మండలంలోని పాతగూడూర్, చర్లపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించారు. పాతగూడూర్ గ్రామానికి చెందిన సుంకిశాల హనుమంతరావు సతీమణి వసంత, చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు తిరుపతి కుమారుడు అక్షయ్ కుమార్ కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లలిత కళా సమితి 50 ఏళ్ల వేడుకలకు సిద్ధం



**చురకలు విలేఖరి మెట్ పల్లి, మార్చి, 11 :** జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో లలిత కళా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14-03-2026 శనివారం హెడ్ పోస్టాఫీస్ సమీపంలోని చావిడి చౌరస్తాలో నిర్వహించనున్న 50 వసంతాల ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని సమితి ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్ మరియు కరపత్రాన్ని విడుదల చేసిన లలిత కళా సమితి అధ్యక్షుడు గోదూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్ మాట్లాడారు. జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి మాట్లాడుతూ...... పల్లె సంస్కృతిని ప్రతిబింబించే డప్పు దరువులు, కోలాటాలు, ఒగ్గుడోలు, గుస్సాడి నృత్యాలు, గౌడశెట్టి, చిందు యక్షగానం, వీధి నాటకాలు, హరికథ, బుర్రకథ వంటి అనేక జానపద కళారూపాలను ఒకే వేదికపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి చైతన్య, అందె మారుతి బాపూజీ, నంబి రాజేందర్ శర్మ, బండి రవి, మర్రి భాస్కర్, తుమ్మనపల్లి రాజు, శేఖర్, నవీన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పరివర్తన సైనికుడు హరి అశోక్‌కుమార్..!



జగిత్యాల : పొగాకు వ్యసనం సామాజికంగా, వ్యక్తిగతంగా అనేక దుష్పరిమాణాలకు దారి తీస్తుంది. జిల్లా కేంద్రం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులుగా పిల్లల నిరాధరణకు గురైన వయోధి కులకు సేవలందిస్తున్న రిటైర్డ్ తహసీల్దార్, న్యాయవాది హరి అశోక్ కుమార్ పొగాకు నియంత్రణకు విశేష కృషి చేస్తున్నారు.

పొగాకు వినియోగం దుష్పరిమాణాలపై ప్రచారం, అవగాహన సదస్సులు..

పొగాకు వ్యసనం వ్యక్తుల ఆరోగ్యాన్ని కుదేలు చేస్తున్న నేపథ్యంలో హరి అశోక్ కుమార్ 2013 లో తహసీల్దార్ గా రిటైర్డు కాగా అప్పటినుంచి న్యాయ వాది గా, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు గా సేవలందిస్తూ పొగాకు వ్యసనం దుష్పరిమాణనాల పై ప్రచారాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ స్ఫూర్తి గా నిలుస్తున్నారు. పొగాకు నియంత్రణ పై విశేషంగా పని చేసే వ్యక్తులకు రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో కంట్రోల్ సంస్థ ఏటా టుబాకో కంట్రోల్ హీరో పురస్కారం అందిస్తుంది. ఈ పురస్కారాన్ని ఆయన ఇటీవల అందుకున్నారు. దేశవ్యాప్తంగా ఎంపికయిన 16 మందిలో జిల్లా నుంచి ఎంపికయిన తొలి వైద్యేతర వ్యక్తి కావడం విశేషం. సిగరెట్, తంబాకు, గుట్కా, ఇతరత్రా మత్తు పదార్థాలను తీసుకునే యువత, విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని వీటిని తీసుకోవడం వలన జరిగే నష్టాలను పోస్టర్ల ద్వారా, సామాజిక మాధ్యమాల్లో వీడియోల ద్వారా, అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. సరదాగా మొదలై అలవాటుగా మారుతున్న పొగాకు పదార్థాల వ్యసనాన్ని వీడాలని చెబితే మొదట్లో కొందరు వాగ్వాదాలు చేశారాని, దాడులకు కూడా ప్రయత్నించారని మా ప్రతినిధితో అన్నారు. అయినప్పటికీ తరుచుగా పొగాకు అనర్థాలపై ప్రచారం చేస్తున్నానని, సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నానని, తమ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథమ్, పి. సి. హన్మంత్ రెడ్డిలు సహకరిస్తున్నారని చెబుతున్నారు.

# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (11):** మార్చి 14వ తేదీ నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి బండారి మధుగారు బుధవారం తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 214 మంది , గోధూర్ ఉన్నత పాఠశాలలో 90 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని , ఈ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని తెలిపారు. 24 మంది అధికారులు ఈ పరీక్షలను వివిధ హోదాల్లో నిర్వహిస్తారని, ఇందులో సెంటర్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్లు, వెహికల్ ఇన్చార్జ్ ఉంటారని, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థి పరీక్షకు హాజరు అయ్యేటట్లు చూడగలరని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయడశీ జరిగిందని, జిల్లా విద్యాధికారి వంద రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగం గా ఉదయం మరియు సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, ప్రతి విద్యార్థి పాస్ అయ్యే విధంగా సన్నద్ధం చేయడం జరిగింద న్నారు. మండలంలోని ఉన్నత పాఠశాల లను సందర్శించినప్పుడు విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో, పరీక్షలలో ఏ ఏ అంశాల నుండి ప్రశ్నలు వస్తాయో సూచించడం జరిగింది. బోర్డు ఎగ్జామ్ మొదటిసారి రాస్తున్నప్పటికీ ఎలాంటి భయాందోళనలకు గురికా కుండా స్వేచ్ఛగా పరీక్షలు రాయగలరని తెలపనైనది. పరీక్ష పరీక్షకు మధ్య ఉన్న ఖాళీ రోజులలో పాఠశాలకు వెళ్లి ఆ విషయ ఉపాధ్యాయులు చెప్పే విషయాలను తూచా తప్పకుండా పాటించి ఎక్కువ మార్కులు తెచ్చుకునే విధంగా కష్టపడగలరని సూచించారు. గత సంవత్సరం జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని, ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటీ లో ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.

# పెగడపల్లి జడ్పీహెచ్ఎస్‌లో వీడుకోలు కార్యక్రమం



**చురకలు విలేఖరి, పెగడపల్లి, మార్చి 11 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడుకోలు కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య సరస్వతి మాతకు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తమ అనుభవాలు, అనుభూతులను పంచుకున్నారు. విద్యార్థులు పాటలతో, డ్యాన్సులతో ఊర్రూతలు ఊగించారు, విద్యార్థులు మిటాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేసి, 10వ తరగతి లో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, ఉపాధ్యాయులు మాధవి, జ్యోతి, శంకరయ్య, శ్రావణకుమార్, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయకుమార్, వేణుగోపాల్, పరమేశ్వర్, శ్రీధర్, మంజుభార్గవి, రమేష్, అనురాధ, అహమ్మదుఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

**చురకలు విలేఖరి, పెగడపల్లి, మార్చి 11 :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గ సాధారణ సమావేశాన్ని అధ్యక్షులు. బుర్ర రాములు గౌడ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ .... ఎస్సీ,ఎస్టీ, మైనారిటి, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం వేబ్రిడ్జి, ఓపెన్ షెడ్డు నిర్మాణం చేయుటకు సమావేశానికి హాజరైన పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారని ఏఎంసీ చైర్మన్ రాములు గౌడ్ తెలిపారు. పెగడపల్లి గ్రామ సర్పంచ్ ఒరుగల అరుణ, ఏఎంసీ కార్యదర్శి ఏ. వరలక్ష్మి, పాలకవర్గ సభ్యులు చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, మ్యాకల మల్లయ్య, అంజన్న నాయక్, శ్రీరాం అంజయ్య, బాలుసాని శ్రీనివాస్, మన్నె గంగరాజం, తౌటు లావణ్య, లింగంపల్లి మహేష్, సంకిటి శ్రీకాంత్ రెడ్డి, అడుప తిరుపతి పాల్గొన్నారు.

### మొక్కట్రావుపేట జిపి భవనం

## ప్రారంభించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేఖరి వెల్గటూర్, మార్చి 11 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముక్కట్రావుపేట నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధ వారం ప్రారంభించారు. రూ, లు 22.50 లక్షలతోఈ జిపిభవనం గతంలో నిర్మాణంపూర్తయ్యే సమయానికి సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం నూతనంగా ఎన్నుకో బడిన పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జిపి నూతన భవ నాన్ని ప్రారంభించి సర్పంచ్ కూస లక్ష్మన్ పాలకవర్గం కొలువు దీరారు. ఈ సందర్భం గా గ్రామం లోని పలు సమస్యల ను ప్రజలు మంత్రి అడ్లూరి దృష్టి కి తీసుకు రాగా, గ్రామంలో తాగు నీటి సమస్యతో పాటు అన్నిసమస్యలుపరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక, మాజీ పిఏసిఎస్ చైర్మన్ లు పొనుగోటి రామ్మోహన్ రావు, మద్దుల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



### ఇఫ్తార్ విందులు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11:** ఇఫ్తార్ విందులు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలో జగిత్యాల జిల్లా ఎంఐఎం అధ్యక్షుడు ఖాజా లియాకత్ అలీ మోసీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హజరై ముస్లింలకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ముస్లిం షాదీఖానాలో ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హజరవుతారని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, జిల్లా టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, సినియర్ పాత్రికేయులు టివి.సూర్యం, కౌన్సిలర్లు డా.అయ్యూబ్ ఖాన్, దుమాల రాజ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మహాప్రస్థానం తరహాలో స్మశాన వాటిక అభివృద్ధి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11 :** హైదరాబాద్ మహాప్రస్థానం తరహాలో జగిత్యాల పట్టణంలోని శ్రీ సత్య హరిచంద్ర స్మశాన వాటికను అభివృద్ధి చేయడం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెల్లడించారు. జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్ లో గల సత్య హరిచంద్ర స్మశాన వాటికలో రోటరీ, ఆపి రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం,పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 3 దశాబ్దాలుగా ఆపి రూటరీ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం అని కొనియాడారు. పుట్టిన వారు గిట్టక తప్పదు చనిపోయిన తర్వాత వారి ఆత్మ ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలన్నారు. ఆపి రోటరీ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు అరవ లక్ష్మీ, పద్మ సింగరావు, రాగుల ప్రదీప్, పిట్ట ధర్మరాజు, బొలుసాని శ్రీనివాస్, రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి, రెడ్ క్రాస్ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, టివి సూర్యం, బోడ్ల జగదీశ్, వేణుగోపాల్, నాయకులు సుధాకర్ రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ సిబ్బంది, ఎన్ సి సి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పేదలకు వరం

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మార్చి 11:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప ఆలోచనలతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పట్టణం మరియు మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు రూ 65,07,540 విలువగల 65 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక





**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 11 :** జిల్లాకు చెందిన నెట్బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, నెట్ బాల్ క్రీడాభివృద్ధి, యువ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ ఎన్నికలకు బి.వేణుగోపాల్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అధ్యక్షునిగా యం ఏ అరిఫ్, ఉపాధ్యక్షులుగా బి.తిరుపతి, భీమేశ్, ప్రధాన కార్యదర్శిగా గౌతమ్, కోశాధికారిగా సుమంత్, సంయుక్త కార్యదర్శులుగా నవీన్, మణిదీప్, ఈసీ మెంబర్లుగా తేజ, సంధ్య, అక్షయ్,యశ్వంత్ ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో నెట్ బాల్ క్రీడను మరింత అభివృద్ధి పరచడానికి కృషి చేసి యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులను పి వేణుగోపాల్, బి రాజశేఖర్ సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

### బాధిత కుటుంబాలను

## పరామర్శించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి, రాయికల్, మార్చ్ 11:** రాయికల్ మండలం మంగ్తా నాయక్ తండ మాజీ సర్పంచ్ బంగారి ఇటీవల అనారోగ్యంతో మృతి మృతి చెందగా మాజీ సర్పంచ్ కుటుంబాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి గురువారం పరామర్శించారు. అనంతరం ఇటిక్యాల్ ఆలూరు గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ ,నాయకులు తంగేళ్ల రమేష్,కొమ్ముల ఆది రెడ్డి, ఏలేటి జలంధర్, జలపతి, శుక్రు నాయక్ పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయ విధానంపై అవగాహన



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మార్చి 11:** మెట్ పల్లి మండలంలోని మెట్లచిట్టాపూర్, విట్టంపేట గ్రామంలో బుధవారం వాషన్ ఎన్జిఓ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు సమికృత వ్యవసాయం విధానంపై అవగాహనా కల్పించారు. ఈ ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ విధానానికి జగిత్యాల జిల్లా ఎంపికవ్వగా దానిలో భాగంగా మెట్ల చిట్టాపూర్,విట్టంపేట్ ఇరుగ్రామంలో మూడు రోజుల పాటు అవగాహనా కార్యక్రమం ఉంటుందని ఈ క్లస్టర్)లో భాగంగా సమీకృత వ్యవసాయ విధానంలో ఇరుగ్రామాల్లో ఎలాంటి పంటలు పండిస్తున్నారు,ఎన్ని చెరువులు,కుంటలు ఉన్నాయి ఎంతమంది రైతుకుటుంబాలు పశు సంపదతో పాటు చేపల పెంపకం చేస్తునానరాని ఆరా తీశారు. అనంతరం గ్రామంలోని వనరులను జిపిఎస్ మ్యాప్ ద్వారా మహిళాచే గుర్తించి వ్యవసాయం పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ గంగాధర్, ఉపసర్పంచ్ నారాయణ,డిపిఎం నారాయణ,ఏపీఎంలు ఫార్మ్ అహ్మద్ హుసేన్,అశోక్,సమాఖ్య అధ్యక్షులు లత,డైరెక్టర్ భాగ్య లక్ష్మి,సీసీ శ్రీనివాస్,విఓఏలు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### జగిత్యాల జిల్లా

## ఆత్మ చైర్మెన్‌గా కాటిపెల్లి గంగారెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, మార్చ్ 11:** రాయికల్ మండల ఇటిక్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి జగిత్యాల జిల్లా ఆత్మ (అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) చైర్మన్ ఛైర్మెన్ గా నియామకం కాగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలవగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, సామల్ల వేణు, నాయకులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్,శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్టెల్ టవర్ నిర్మాణం జనవాసాల మధ్య వద్దే వద్దు

**-గ్రామానికి దూరంగా నిర్మించుకోండి**
**-గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట టెంట్ వేసి రిలే నిరాహార దీక్షలు చేపట్టిన 5, 6, 7 వార్డుల ప్రజలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 11 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో జనవాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మాణం వద్దే వద్దని గ్రామానికి దూరంగా నిర్మించుకొండని 5,6,7వార్డుల ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట టెంట్ వేసుకొని బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.వారికి మద్దతుగా గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు బడే రమేష్ ఉచ్చిడి పవన్ రెడ్డి గట్ల మహిపాల్ రెడ్డిలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎయిర్టెల్ టవర్ జనవాసాల మధ్య నిర్మించడానికి గ్రామపంచాయతీ ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఆరవ వార్డులోని తడకమండ్ల కరుణాకర్‌రెడ్డికి చెందిన ఖాళీస్థలంలో ఎయిర్టెల్ సమస్థ ఉద్యోగులు నిర్మాణం ప్రారంభించారని తెలిపారు.జన వాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మించవద్దని రేడియేషన్ వల్ల ప్రజల ఆరోగ్యాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున పిల్లల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం వద్దంటున్నామని టవర్ గ్రామ ప్రజలకు అవసరమే కాని గ్రామానికి దూరంలో నిర్మించుకుంటే తమకు అభ్యంతరం లేదని ఆయన అన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు స్థానిక తహసిల్దార్ ఎంపీడీవో,ఎస్సై సీఐల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వనందున బుధవారం రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడం జరిగిందని జనవాసాల మధ్య ఎయిర్టెల్ టవర్ నిర్మాణం నిలిపివేస్తునట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతామని 5,6,7వార్డుల ప్రజలు ప్రకటించారు.




# అకమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టించిన రైతులు

**-రెండు ఇసుక ట్రాక్టర్లతో పారిపోయిన ఇసుక మాఫియా**
**-ఇసుక ట్రాక్టర్లను సెల్‌పోన్‌లో రికార్డు చేసి పోలీసులకు అప్పగించిన రైతులు**
**-ఆధారాలతో రెవిన్యూ మైనింగ్ పోలీసు అధికారులకు బుధవారం పిర్యాదు చేయనున్న రైతులు**






**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 11 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర హరిదాస్ నగర్ గ్రామాల మధ్య గల చిట్టి వాగులో మంగళవారం రాత్రి ఇసుక మాఫియా గాళ్ళు రెండు ట్రాక్టర్ల లో ఆక్రమంగా ఇసుక తరలించుక పోతుండగా అదే గ్రామానికి చెందిన సమీప పోలాల రైతులు పట్టుకొనే ప్రయత్నం చేశారు.అట్టి ట్రాక్టర్లలో లోడ్ చేసిన ఇసుకను ట్రాక్టర్ నెంబర్‌ల తో సహా సెల్‌పోన్లో రికార్డు చేసి పోలీస్ 100 డయల్ నెంబర్‌కు స్థానిక విలేకరులకు ఫోన్‌చేయగా ఇద్దరు పోలీసులు మంగళవారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో ఘటన స్థలానికి చేరుకునేలోగా టిజి 23టి 2085,టి ఎస్ 17టి 4887 నెంబర్ ట్రాక్టర్లు ఇసుకలోడ్‌లతో పారిపోయారు.చిట్టీ వాగు నుండి అదికారులు అనుమతులు ఇవ్వకున్న ఇసుక మాపియా గాళ్ళు తరచుగా అదికారుల కళ్ళుగప్పి ఆక్రమంగా ఇసుక తరలించుకపోవడం వలన భూగర్భజలాలు అడుగంటిపోయి మా పోలాలకు నీరు అందక ఎండి పోయేప్రమాదం ఉందని చిట్టి వాగు సమీప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సెల్ పోన్లో రికార్డు చేసిన ఆదారాలతో బుధవారం రెవెన్యూ పోలీసు మైనింగ్ అదికారులకు ఇసుక మాఫియా గాళ్ళపై చర్యలు తీసు కోవాలని పిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు.

# నేత్రదానం మహా పుణ్యకార్యం

**- ఘనంగా నేత్రదాత జక్కం ప్రేమలత సంస్మరణ సభ**
**- కుటుంబ సభ్యులకు అభినందనలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 11 :** నేత్రదానం మహా పుణ్య కార్యమని గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డి.మాధవరావు,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగ మూర్తి అన్నారు.ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జక్కం మారుతి సతీమణి ప్రేమలత ఈ నెల 1న అకాల మరణం చెందగా, బుధ వారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యం లో సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా నేత్రదాత ప్రేమలతకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దుఃఖ సమయంలో కూడా ప్రేమలత నేత్రాల ను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నేత్రదానం ద్వారా ఇతరులకు వెలుగు నింపడం గొప్పసేవ అని పేర్కొన్నారు. ప్రేమలత భర్త జక్కం మారుతి,కుమా రులు సతీష్-సరిత,సురేష్-సంతోషి తదితరులను అభినందించారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ తరపున వారికి అభినందన పత్రం అందజేశారు.కార్యక్రమంలో టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా జర్నలిస్టు సంఘం ఎథిక్స్ కమిటీ కో-కన్వీనర్ పందిళ్ల శ్యామ్ సుందర్,సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు,ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పూదరి కుమార్, సికియర్ జర్నలిస్టులు జక్కం సత్యనారాయణ, రాంశంకర్, అఖిల గాండ్ల రాష్ట్రసంఘం ప్రధాన కార్యదర్శి కూతురు లక్ష్మణ్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వెంకట్రాజం,ప్రతి నిధులు నూడిగొండప్రకాష్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 11 :** కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయినట్లు మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ బుధవారం తెలిపారు.మొత్తం 169 విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు.ఈ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16వరకు కొనసాగుతాయని తెలిపారు.ఇక్కడ కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల 61మంది విద్యార్థులు రొంపి కుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు 71మంది జూలపల్లి 24 మంది విద్యార్థులు పెద్దపల్లి మండలం రంగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల 13 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్షలు వ్రాయనున్నారు.ఈ పరీక్షాకిలకు గాను ఏడు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ పరీక్ష కేంద్రానికి ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు ఈ ఓదలు చీఫ్ సూపర్డెంట్ గా వ్యవహరిస్తారు.అలాగే ముత్తారం మండలం పోతారం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు జక్కని శ్రీనివాస్ డిపార్ట్మెంటల్ అధికారిగా వ్యవహరించనున్నారు.ఆయా గదుల్లో విద్యార్థుల రూల్ నెంబర్లు గురువారం వేణు ఉన్నారు.అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విజయకుమార్ పేర్కొన్నారు.

## రంగుల జీవితాలను చీకటిమయంగా మార్చుకోవద్దు

**-ఎస్సై కొట్టే ప్రసాద్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 11 :** విద్యార్థిని విద్యార్థులు రంగుల జీవితాన్ని చీకటిమయంగా మార్చుకోవద్దని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ఇల్లందుల విజయకుమార్ అధ్యక్షత వహించగా ఎస్సై కొట్టే ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చివరి మెట్టని ఇక్కడి నుండి మీరు ఉన్నత స్థాయికి వెళ్లే వారవుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ లో బుద్ధిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఒక ఐఏఎస్ ఐపీఎస్ మరియు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. నేడు యువత పెడదారిన పడుతుందని చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాన్ని చీకటి మయంగా మార్చుకోవద్దని పేర్కొన్నారు.అలాగే ప్రతి విద్యార్థి ఇంటర్మీడియ ట్లో తమ గురి ఒకదానిపై పెట్టి విజయం సాధించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అల్లరించాయి. ఈ కార్యక్రమంలో, శంకర్, గసిగంటి రమేష్, సతీష్, భరత్, రాజనర్సు, రేణుక, రజని వందన, స్రవంతి, మీనా, శ్రీనివాస్, ఈశ్వర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా చలివేంద్రం ప్రారంభం



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 11 :** వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ జీ పి పాలకవర్గం ఆధ్వర్యంలో హిమ్మత్ నగర్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన చల్లివేంద్రంను పాలకవర్గంతో కలిసి రిబ్బన్ కట్ చేసి వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా మంచినీళ్లను ప్రజలకు,వాహదారులకు ఎంతో ఉపయోగపడతాయని అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్,వెంకన్న,రమేష్,రవీందర్,స్వప్న,నవ్య,రమ,వినోద,మాజీ ఎంపిటిసి నల్ల మమతా తిరుపతిరెడ్డి, చిలువేరు రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ నారీ శక్తి అవార్డు ప్రధానం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 11 :** వి. ఎస్. ఎస్.ఎస్ ట్రెజరర్ సునీత ఇందారపు కు భారతీయ నారిశక్తి ఇంటర్నేషనల్ అవార్డు ప్రధానం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, సికింద్రాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ విద్య నగర్‌లోని,సిటీ కల్చరల్ ఆడిటోరియం లో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆడిటోరియంలో, మంగళ వారం సాయంత్రం మన చేయూత స్వచ్ఛంద సంస్థ, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి భారతీయ నారీశక్తి జాతీయస్థాయి అవార్డును సునీత ఇందారపు కు స్ఫూర్తి సర్వీస్ సొసైటీ




ఇండియా ఎన్జీవో ఫౌండర్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్, ఏషియన్ వేదిక్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల మంజుల,వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్,వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్,స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ప్రతినిధులు,ఇండియన్ ఎన్జీవో చీఫ్ అడ్వైజర్ జిహెచ్ఎంసి బీజేపీ నాయకుడు గూడూరు శ్రీధర్ రెడ్డి, మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి కార్యాలయ సెక్రటరీ డాక్టర్ కాశీ విశ్వనాథ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ సరిత మాలో ప్రముఖుల చేతుల మీదుగా అందించడం జరిగింది.

అనంతరం సునిత మాట్లాడారు.గత 16 సంవత్సరాలుగా మన చేయూత స్వచ్ఛంద సంస్థ,అధ్యక్షురాలుగా, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ట్రెజరర్ గా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలలో సేవలు అందిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని అమె తెలిపారు.తను చేస్తున్న సేవలను గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని. తనకు భారతీయ నారిశక్తి ఇంటర్నేషనల్ అవార్డు ఆనందంగా ఉందన్నారు.ఈ అవార్డును అందించిన సంస్థ బాధ్యులకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అని తెలిపారు. అవార్డును తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు.

# రోజాతో దైవ క్షమాభిక్ష

పవిత్ర రమజాన్ మాసం ముస్లింల ఆధ్యాత్మిక జీవితంలో అత్యంత పవిత్రమైన, పరమార్థభరితమైన కాలం. ఇది కేవలం ఉపవాసాల సమాహారం మాత్రమే కాదు మనసును శుద్ధి చేసే సాధనం, సరైన జీవన దిశను సూచించే శిక్షణాకాలం. ఈ నెల మానవుల అంతరంగాన్ని మార్చే శక్తిని కలిగివుంది. ఖురాన్, హదీసుల వెలుగులో రమజాన్ అసలు ఉద్దేశాన్ని పరిశీలిస్తే, ఇది ఆత్మపరిశీలన, తఖ్వా, క్షమాభిక్ష, సమాజ శ్రేయస్సు కోసం వచ్చిన అరుదైన అవకాశమని అర్థమవుతుంది.

**పవిత్ర ఖురాన్ లో అల్లాహ్ ఇలా ప్రకటించాడు:**

'విశ్వాసులారా! మీ పూర్వీకులపై ఉపవాసం ఎలా విధిగా నిర్ణయించబడిందో, అలాగే మీపై కూడా నిర్ణయించ బడింది. దీనివల్ల మీలో భయభక్తులు (తఖ్వా) జనించే అవకాశం ఉంది. ( సూరె బఖరా 2 : 183)

దైవ ప్రవక్త ముహమ్మద్ (స) ఇలా అన్నారు: 'ఎవ రైతే విశ్వాసంతో, ప్రతిఫలాపేక్షతో రమజాన్ ఉపవా సాలు పాటిస్తారో, వారి గత పాపాలు క్షమించబడ తాయి.' (సహీహ్ బుఖారీ). ఇది ఎంతటి మహత్తర వాగ్దానం! మన గత తప్పిదాలు ఎన్ని ఉన్నా, నిజమైన తౌబాతో, నిజాయితీతో ఈ నెలను గడిపితే, దేవుని క్షమాభిక్ష ద్వారాలు మనకోసం తెరుచుకొని వుంటాయి.రమజాన్ మనిషిలో కరుణను పెంచుతుంది. ఆకలితో అలమటించే పేదవాడి బాధను అర్థం చేసుకునే గుణం అలవర్చుతుంది. అందుకే ఈ నెలలో జకాత్, సదఖా, ఫిత్రా వంటి దాన ధర్మాలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఉపవాసం వ్యక్తిగత ఆధ్యాత్మిక సాధన అయితే, దానం సామాజిక బాధ్యత. ఈ రెండూ కలిసినప్పుడు మాత్రమే రమ జాన్ సంపూర్ణమవుతుంది.అదే సమయంలో రమజాన్ ఆత్మపరిశీలనకు పిలుపునిస్తుంది. మన మాటల్లో, చేతల్లో, వ్యవహారంలో, ఆలోచనల్లో ఏ మేరకు మార్పు వచ్చిందో తెలుసుకునే అవకాశం కల్పిస్తుంది. కేవలం పగలు ఆకలితో ఉండి, రాత్రి కడుపునిండా తిని పడుకుంటే అది రమజాన్ ఆత్మకు విరుద్ధం. ఉపవాసం మన నాలుకను అబద్ధాల నుంచి, మన కళ్ళను అనుచిత దృశ్యాల నుంచి, మన హృదయాన్ని ద్వేషం నుంచి కాపాడాలి.ప్రవక్త (స) హెచ్చరించారు: 'ఎవరైనా అబద్ధాన్ని, చెడు ప్రవర్తనను విడిచిపెట్టకపోతే, కేవలం తినడం, తాగడం మానుకోవడం వల్ల ఎలాంటి ఉపయోగంలేదు, అల్లాహ్కు అలాంటి ఉపవాసం అవసరం లేదు.' (సహీహ్ బుఖారీ). ఈ రమజాన్ మన జీవితంలో ఒక మలుపు కావాలి. ఖురాన్తో మన బంధాన్ని పునరుద్ధరించుకోవాలి. నమాజు లను క్రమబద్ధంగా చెయ్యాలి. తహజ్జుద్, తరావీహ్ లతో రాత్రులను ప్రకాశవంతం చేయాలి.దేవునిముందు మోకరిల్లి కడుదీనంగా దుఆ చేయాలి. సమాజంలో శాంతి, సహనం, సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొం దించాలి.ఈసారి రమజాన్ ఎలా గడపాలన్న దానిపై ఒక స్పష్టతకు రావాలి. ఖురాన్ను కేవలం పారాయణం చేయ డమే కాదు, అర్థం చేసుకోడానికి, అమలు చేయడానికి ప్రయ త్నించాలి. చెడు అలవాట్లు ఏమైనా ఉంటే వెంటనే విసర్జించాలి. మంచిని అలవాటు చేసుకోవాలి.రమజాన్ కేవలం ముప్పై రోజులు కాదు; అది మిగిలిన పదకొండు నెలలకు దారి చూపే శిక్షణగా మలచుకోవాలి. ఈ నెలలో మనం నేర్చుకున్న నియంత్రణ, సహనం, దైవభీతి సంవత్సరం పొడ వునా కొనసాగితేనే రమజాన్ ఆచరణలకు ఫలితం ఉంటుంది. అల్లాహ్ మనకు ఈ రమజాన్ లో పటిష్ట విశ్వాసం, పరిపూర్ణ ఆరోగ్యం ప్రసాదించి, తఖ్వాతో కూడిన జీవితం గడిపే భాగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుందాం.



**-ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్**
**మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్**

# జ్యోతికి10వేల సాయం అందించిన శివసాయి సంస్థ

**చురకలు ప్రతినిధి పెద్దపల్లి ,మార్చి 11 :** శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ పెద్దపల్లి బ్రాంచ్ నుంచి పెద్దపల్లి కి జ్యోతి అనే నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక చదువు కోసం పదివేల రూపాయలను విరాళంగా అందించింది.శివసాయి కంపెనీ ఎం డి ఆదేశాలను పాటిస్తూ, సీనియర్ డైరెక్టర్ శ్రీమతి నాగుల కమల ఆధ్వర్యంలో, షేర్ హోల్డర్ నాగుల శ్రీధర్ నిర్వహణలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రస్తుత 3వవార్డు కౌన్సిలర్ మొలంగురి కమల్ మాజీ కౌన్సిలర్ తాడూరి శ్రీమన్నారాయణ ,శివసాయి కంపెనీ ఎంప్లాయిస్ లక్ష్మినారాయణ, సాయిప్రియ,సరిత,సుగుణ,స్రవంతి, హారతి,సంధ్య,లక్ష్మి,వాణి,రాజేశ్వరి, అంజమ్మ,నాగరాజు,లావణ్య,సంజన, పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ దూడం కళ్యాణి,ఆఫీస్ స్టాఫ్ గెల్లు శ్రీలత,పెరుక రోజరాణి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా శివసాయి సొసైటీతరుపున నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకొండ రాజేశ్వరి కుమార్తె జుట్టు జ్యోతి పేరు మీద 10000(ఫిక్స్ డిపాజిట్) ఆర్థిక సహాయం చేయడం




జరిగింది.మహిళలు అందరూ కలిసి కేక్ కటింగ్ ప్రోగ్రాం జరిగింది.వచ్చిన అతిథులను సన్మానించారు. మహిలశీదరు కలిసి శివసాయి సొసైటీ స్థాపించిన ఎండికి ఈ సందర్భంగా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంథనివాసికి అరుదైన గౌరవం

**-డాక్టర్ ప్రియాంకకు ఘనంగా సన్మానం**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 11 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంథనికి చెందిన డాక్టర్ రామడుగు ప్రియాంక ను బుధవారం ఘనంగా సన్మానించారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.చర్మవ్యాధి నిపుణురాలుగా మంచి గుర్తింపు పొందిన ప్రియాంకను ఉత్తమ వైద్యురాలుగా గుర్తించి ఈ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రియాంక తండ్రి రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులుగా మంచి పేరు తెచ్చుకున్నారు.స్థానిక మార్గదర్శి పాఠశాలలో చురుకైనా విద్యార్థినిగా ప్రియాంక మంచి మార్కులతో ఉత్తీర్ణురాలై మెడిసిన్‌లో సీటు సంపాదించారు.అనంతరం వైద్యవృత్తిలోస్థిరపడి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూఅందరి మన్ననలు పొందుతున్నారు.ప్రియాంకకు ఉత్తమ వైద్యులుగా అవార్డు రావడంపై స్థానికంగా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి.

## పదో తరగతిలో మంచి ర్యాంకులు సాధించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 11 :** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని రామగిరి మండలం కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు.బుధవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ,విద్యార్థులు భయాన్ని పక్కన పెట్టి ధైర్యంగా పరీక్షలు రాయాలని,శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి కల్వచర్ల గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు అవగాహన

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 11 :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో కార్యాలయం నందు వార్డు సభ్యుల శిక్షణలో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత



కేంద్రం కో ఆర్డినేటర్ దయా అరుణ మరియు జెండర్ స్పెషలిస్ట్ సుచరిత , డిసిపి యూనీట్ సతీష్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలల సంరక్షణ, మహిళా చట్టాలు, ప్రభుత్వ పథకాలు, లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, ప్రభుత్వం అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ లు 1098, 181, 14567, 155326, 15100,14446 ల గురించి వార్డు సభ్యులకు వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని , యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీ సరస్వతి, టీచర్లు క్యాడర్ ఎన్జీవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్లో రూ.150కోట్ల సిఎంఆర్ ధాన్యం హాంఫట్?

**-తూతూ మంత్రంగా విచారణ?**

**-అధికారులు, మిల్లర్లు కుమ్మక్కు?**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ డివిజన్లో ఒకటి కాదు..రెండు కాదు..సుమారు రూ.150 కోట్ల సి ఎం ఆర్ ( కష్టమ్ మిల్లింగ్ రైస్) ధాన్యాన్ని రైస్ మిల్లర్లు నొక్కేశారు. ప్రభుత్వం నుండి ధాన్యాన్ని పొందిన మిల్లర్లు బియ్యంగా మార్చి ఇవ్వాల్సి ఉండగా..ఆబియ్యం మాయమైంది. రాజులసొమ్ము రాళ్లపాలు అన్నట్లుగా ఉంది సి ఎం ఆర్ ధాన్యం పరిస్థితి. ప్రజాధనానికి రైస్ మిల్లర్లు తూట్లు పొడిచారు.అందిన కాడికి దండుకున్నారు.ప్రభుత్వ ధాన్యాన్ని, బియ్యాన్ని తప్పుదారి పట్టించి సొంత ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఐతే ప్రభుత్వ ధాన్యాన్ని కాపాడాల్సిన అధికార యంత్రాంగం మిల్లర్లతో కుమ్మక్కైనట్లు విమర్శలు,ఆరోపణలు ఉన్నాయి.తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా ఈ వ్యవహారంలో మిల్లర్లు, వ్యాపారులు,ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములు అయినట్లు తెలుస్తోంది.

**బకాయిలు పడ్డది వీళ్ళే**

హుజురాబాద్ డివిజన్లో హుజురాబాద్,జమ్మికుంట, శంకర పట్నం మండలాల్లో 2021-22 నుండి 29 రైస్ మిల్లుల యజమానులు రూ.151కోట్ల సిఎంఆర్ (కష్టమ్ మిల్లింగ్ రైస్) ధాన్యాన్ని మిల్లర్లు బకాయి పడ్డారు. ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లికి చెందిన సీతారామ ఇండస్ట్రీస్ అత్యధికంగా రూ. 55 కోట్ల ధాన్యం బకాయి పడింది. జమ్మికుంట మండలం కోరపల్లిలోని మహాలక్ష్మి ఆగ్రో కూడా రూ.50 కోట్ల ధాన్యం బకాయి పడింది.మొలంగూర్ పవనసుత 5.5 కోట్లు,బోర్నపల్లిలోని సాయి ట్రేడర్స్ (జగన్మాత) రూ.2.20 కోట్లు, వీరాంజనేయ రూ.2కోట్లు, పెద్దపాపయ్యపల్లి పరమేశ్వర రూ. 90 లక్షలు,వంశీ ఇండ్రస్టీస్ రూ.5.93 కోట్లు, హుజురాబాద్లోని వినాయక (రాజరాజేశ్వర ట్రేడర్స్)రూ.4.64 కోట్లు, ఇప్పల నర్సింగాపూర్ లక్ష్మి గణపతి 5.80కోట్లు,రంగాపూర్ విరాట్-రూ.97లక్షలు,మొలంగూర్ లక్ష్మి ఎంఆర్ఎం రూ.2.60కోట్లు, బాలాజీ 3.69కోట్లు, కేశవపట్నం ఎస్వి రూ.2.94కోట్లు, ఆముదాలపల్లి రాజరాజేశ్వర ఇండ్రస్టీస్ రూ. 3.27 బకాయి పడ్డారు.

**ఇక అంతేనా?**

రైస్ మిల్లర్లు 2021-22 నుండి ధాన్యం బకాయి పడ్డారు. బకాయిలు ఉన్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వొద్దు. కానీ బకాయి ఉన్నప్పటికీ తదనంతరం కూడా ధాన్యం కేటాయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జమ్మికుంట ప్రాంతంలోని రెండు మిల్లులు రూ. 100 కోట్ల దాకా బకాయిలు పడగా అధికారులు నామమాత్రంగా కేసులు నమోదు చేసారు.కేసులు నమోదు చేసినప్పటికీ సంబంధిత మిల్లర్లు మాకు ఏమి కాదు అన్న ధోరణిలో దర్జాగా తిరుగు తున్నారు.ఈ వ్యవహారంలో సివిల్ సప్లై, విజిలెన్స్,టాస్క్ ఫోర్స్ అధికారులపై కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార యంత్రాంగం స్పందించి వ్యాపారుల ప్రయివేటు ఆస్తులు గుర్తించి జప్తు చేసి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రాబట్టుకోవాల్సి ఉంది.

# 14న జరిగే అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్ చేయాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 11 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న తలపెట్టిన"మహా పాదయాత్ర"ను బీజేపీ శ్రేణులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతలు,కార్పొరేటర్లతో బుధవారం రోజున కరీంనగర్లోని ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్లో"అంజన్న ఆశీర్వాద యాత్ర"సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ పదవిని బిజెపికి ఎప్పగిస్తే తన పార్లమెంటు పరిధిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రజా ప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రకటించారన్నారు. అంజన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా బిజెపిని ఆశీర్వదించి మేయర్ పీఠాన్ని అప్పగించడంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మొక్కుచెల్లించు కోవడానికి సిద్ధమయ్యారని,ఆ మేరకే ఈనెల 14న అంజన్న ఆశీర్వాదయాత్ర పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టార ని తెలిపారు.ఈ యాత్రకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో నూతనం గా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఉపసర్పంచులు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ తో పాటు దాదాపు పదివేల మంది కార్యకర్తలతో కలిసి ఈ మహా పాదయాత్ర ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేయబోతున్నారని తెలిపారు.ముఖ్యంగా 14వ తేదీనే 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలుజరుగుతున్నందున పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తేతకుండా , క్రమశిక్షణతో యాత్ర ముందుకు కొనసాగాలన్నారు.14నఉదయం 6గంటలకే మహాశక్తి ఆలయానికి బిజెపి నాయకులు కార్య కర్తలు తరలిరావాలని సూచించారు. ముఖ్యంగా బూత్‌స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులంతా తప్పకుండా అంజన్న ఆశీర్వాదయాత్రలో పాల్గొనాల న్నారు.14న ఉదయం 7గంటలకు కరీంనగర్లోని మహాశక్తి ఆలయం నుండి ఈ మహా పాదయాత్ర ప్రారంభమవుతుందనీ,రేకుర్తి,కొత్తపల్లి, గంగాధర,పూడూరు,కొడిమ్యాల, మల్యాల మీదుగా కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకోవడం జరుగుతుంది అని,దాదాపు 40 కి.మీల మేరకు కాలి నడకన వెళ్లి కొండగట్టు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేంద్రమంత్రి బండి సంజయ్ మొక్కులు చెల్లించనున్నారని తెలిపారు.అనంతరం కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్,వాసాల రమేష్ , సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, ఓదెలుతో పాటు నగరపాలక సంస్థ కార్పొరేటర్లు,కరీంనగర్ జోన్ బాధ్యులు, వివిధ మోర్చాల బాధ్యులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 11 :** రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ అధ్యక్షతన తేదీ 11-3-2026 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జనవరి 2026,ఫిబ్రవరి 2026 మాసంల ఆదాయ వ్యయములు పరిశీలించారు. అందులో భాగంగా 2026,2027 ఆర్థిక సంవత్సరంకు కార్యాలయం నుంచి తయారు చేసిన బడ్జెట్ మంజూరుకై పంపడం జరిగింది.ఏసంగి పంటలకు మ్యాచర్ మిషన్లు టార్పోలిన్ కవర్స్ కాంటలు సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్లు కొంగారి కిష్టరెడ్డి మర్రి నారాయణ రెడ్డి,సత్యం రెడ్డి మేడిపల్లి రవీందర్ మేండే శ్రీనివాస్ చెట్టుపెల్లి బాలయ్య,ధరావత్ గణపతి జంగాశ్రీకాంత్ రెడ్డి గుల్లపల్లి లక్ష్మారెడ్డి గంట లక్ష్మి బుచ్చగౌడ్,పొన్నాల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాద మహా యాత్రకు"
# హిందూ బంధువులు తరలి రావాలి



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 11 :** "అంజన్న ఆశీర్వాద మహా యాత్రకు" వేయిల సంఖ్యలో హిందూ బందవులు,అడుగు అడుగులో పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ తో పెద్ద ఎత్తున యాత్రలో పాల్గొనాలని బుధవారం వీణవంక మండల కేంద్రంలో బిజెపి నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,మాజీ మండలం అధ్యక్షులు ఆదిరెడ్డి, ముత్యల రవీందర్, ఎంగటి శ్రీనివాస్,దాసరి భాస్కర్,బొంగోని సదానందం, ఉడుత కుమార్,బండారితిరుపతి,నల్లగొండ సదానందం నాయకులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపాలిటీకి..
# ఆర్థిక సంఘం నిధులు వచ్చేనా?

**-కొత్త కార్యవర్గం పయనమెటు?**

**-వందశాతం పన్నులు వసూలయ్యేనా?**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

వందశాతం పన్నులు వసూలు చేసి 15 వ ఫైనాన్సు కమిషన్ నిధులు తెచ్చుకోవడం హుజురాబాద్ మున్సిపాలిటీకి సవాల్ గా మారింది. గత ఏడాది అప్పటి మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో సుమారు రూ. 3 కోట్ల పన్నులు వసూలు చేసి మున్సిపాలిటీ వందశాతం పన్ను వసూళ్లు సాధించి రికార్డ్ బ్రేక్ చేసింది. దీంతో రూ. కోటి 15 వ ఫైనాన్స్ నిధుల నుండి వచ్చాయి. ఈ నిధులతో కరీంనగర్ - వరంగల్, బోర్నపల్లి రహదారుల్లో డ్రైనేజి నిర్మాణానికి ప్రతిపాదించారు. కమిషనర్ గా సమ్మయ్య జనవరి 2026 వరకు పనిచేసారు. అప్పటికే 92 శాతం పన్నులు వసూలయ్యాయి. మరో 8 శాతం మాత్రమే వసూలు కావాల్సి ఉంది. ఐతే మరో 18 రోజుల సమయం మాత్రమే ఉంది. లేకుంటే మున్సిపాలిటీ రూ.కోటి దాకా నష్టపోయే అవకాశం ఉంది. తద్వారా పరోక్షంగా అభివృద్ధిపై దెబ్బపడే అవకాశం ఉంది. గతంలో వందశాతం పన్నులు వసూలు చేసినందుకుగానూ హుజురాబాద్ మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయిలో పేరు గుర్తింపు వచ్చాయి. అలాగే ఆర్థిక సంఘం నిధులతో ఒక జెసిబి, నాలుగు ట్రాక్టర్లు, స్వచ్ వాహనాలు కూడా కొనుగోలు చేసారు. హుజురాబాద్లో 35 వేల జనాభా ఉండగా, సుమారు పదివేల ఇంటిపన్నుల అసెస్మెంట్స్ ఉన్నాయి. గత కమిషనర్ సమ్మయ్య సిబ్బందిని ప్రోత్సహిస్తూ.. వందశాతం పన్నులు వసూలు అయ్యేందుకు కృషి చేసారు. పాలకవర్గం లేకున్నప్పటికీ అన్ని ముందుండి నడిపారు. ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు పనిచేసారు. కానీ ప్రస్తుతం కొత్త పాలకవర్గం వచ్చింది. కానీ క్షేత్ర స్థాయిలో ఎలా ముందుకు వెళ్ళాలి? అనే దానిపై ఇంకా అవగాహనకు రానట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతం వచ్చిన కొత్త కమిషనర్ కూడా మిగిలిన 8 శాతం పన్నుల వసూళ్లపై పెద్దగా దృష్టిపెట్టనట్టుగానే కనిపిస్తోంది. ఆర్థిక సంవత్సరం ముగింపుకు సమయం దగ్గరపడుతుండడంతో.. వందశాతం పన్నులు వసూలుచేసి మున్సిపాలిటీకి లాభం చేకూర్చే ఆర్థిక సంఘం నిధులను కొత్త కమిషనర్, చైర్మన్, కార్యవర్గం తీసుకువస్తారా? లేదా? అనే చర్చ స్థానికంగా జరుగుతోంది.



# చెస్ గేమ్‌తో మెదడు పనితీరు మెరుగుపడుతుంది

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11 :** చెస్ గేమ్ తో జ్ఞాపకశక్తి విశ్లేషణ సమస్య పరిష్కారం నైపుణ్యాలను పెంచుతుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాలలో గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ అధ్యక్షులు గంద్ర వెంకటరమణారావు సహకారంతో జగిత్యాల అర్బన్ మండల పరిధిలోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ 48 పాఠశాలలకు 200 చెస్ బోర్డు లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ చెస్ గేమ్ తో ఓర్పు సహనం క్రమశిక్షణ అలవాటు పడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని వారన్నారు. మున్సిపల్



చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించినందుకు గ్రేటర్ అట్లాంటా సొసైటీ ఆఫ్ తెలంగాణ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రకళ, చెస్ నెట్వర్క్ × ఫౌండర్ సుధీర్, వార్డ్ కౌన్సిలర్ అరవ లక్ష్మి, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, కమిటీ సభ్యులు సురేష్, సెక్టోరల్ ఆఫీసర్ మహేశ్, మాజీ కోఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పుష్కరఘాట్లు మంజూరు చేయాలి

### -మంత్రి అడ్లూరికి ఎమ్మెల్యే డా.సంజయ్ వినతి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 11 :** జగిత్యాల నియోజక వర్గంలో గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజల సౌకర్యార్థం నూతన పుష్కర ఘాట్ల మంజూరు, పుష్కర ఘాట్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బుధవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు వినతి పత్రాన్ని అందజేశారు. జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి, కమ్మునూరు గ్రామాలలోని పుష్కరఘాట్ల మరమ్మతులు చేపట్టాలని, రంగసాగర్, మంగేల, చిత్రవేణిగుడెం, రేకులపల్లి, చిన్న కొల్వాయి లో నూతన పుష్కర ఘాట్ల ను మంజూరు చేయాలని కోరారు.

## మోగా ఎడ్యుకేషన్ ఫేర్ పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 11 :** జగిత్యాల పట్టణంలోని టిఎన్జివో ఫంక్షన్ హాల్లో మార్చి 15న తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మోగా ఎడ్యుకేషన్ ఫేర్ పోస్టర్ను బుధవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లు ఆవిష్కరించారు. కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముసిపట్ల రాజేందర్, ముసిపట్ల దేవేందర్, తెలంగాణ విద్యా సమితి చైర్మన్ తారక్ గౌడ్, శ్రీనివాస్, ప్రవీణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించుకోవాలి





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 11.** ప్రతి విద్యార్థి క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించుకోవాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. ఇటీవల పాఠశాలకు నూతనంగా స్కౌట్ సైడ్ గైడ్స్ ద్వారా యూనిఫారంలు మంజూరయ్యాయి. స్కౌట్స్ గైడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీరు హాజరయ్యారు. కమాన్ పూర్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ 16 మంది స్కౌట్స్ మరియు 16 మంది గైడ్స్ లకు యూనిఫామ్స్ పంపిణీ ఎస్సై కొట్టే ప్రసాద్, ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి సేవాభావం ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలు ఎదుటివారికి సహాయం చేయడం ప్రథమ చికిత్స మరియు నైతిక విలువలు పెంపొందించుటకు ఈ స్కౌట్ సైడ్ గైడ్స్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ సమావేశాన్ని ద్వేషిస్తూ తెలియజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ యొక్క ప్రాముఖ్యత మరియు స్లోగన్ “ఎల్లప్పుడు సిద్ధంగా ఉండు “. బి ప్రిపేర్డ్“ అనే నినాదంతో పనిచేస్తుందని ఈ సంస్థలో ప్రతి ఒక్క విద్యార్థి సమాజసేవలో తమ వంతు పాత్ర పోషిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని సభను ఉద్దేశించి తెలియజేయడం జరిగింది., శంకర్, గసిగంటి రమేష్, సతీష్, భరత్, రాజనర్సు, రేణుక, రజని వందన, స్రవంతి, మీనా, శ్రీనివాస్, ఈశ్వర్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# చదువును మించిన ఆస్తి లేదు

### -విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### -రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 11:** ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించా లని, సమాజంలో చదువును మించిన ఆస్తి లేదని తల్లిదండ్రు లు తమపిల్లలు నాణ్యమైన విద్య అభ్యసించేందుకు ప్రోత్సహించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన వంట గదులను మంత్రి అడ్లూరిలక్ష్మన్ కుమార్ ప్రారంభించారు. మంత్రి అడ్లూరికి పాఠశాల విద్యార్థులు



ఘనస్వాగతం పలికారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అనేక మంది గొప్ప వ్యక్తులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవ త్సరం ప్రారంభంలోపు పాఠశాల ల్లో పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గుల్లకోట గ్రామంలో రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం, పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ పాత్ర కీలకం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 11 :** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ విభాగం కూడా కీలక పాత్ర పోషిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తోందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారు అభినందించారు. సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్చరణ (మోబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎస్పీ గారు పరేడ్ మైదానంలో నిర్వహించిన సాయుధ దళాల సమీకరణ కవాతు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు,సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పని చేస్తోందని, అదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. వార్షిక మోబిలైజేషన్ శిక్షణలో భాగంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్,



సెర్మోనియల్ డ్రిల్, గార్డ్ మౌంటింగ్, మాబ్ ఆపరేషన్, ఫైరింగ్, నాకబంది, పికెట్స్, వీఐపీ బందోబస్త్ విధులు, ప్రిసనర్ మరియు క్యాష్ ఎస్కార్ట్ వంటి అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు.

పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ శారీరక దారుఢ్యం కాపాడుకోవాలని ఎస్పీ గారు సూచించారు. ఇందుకు మోబిలైజేషన్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన మరియు శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఎస్పీ గారు తెలిపారు.

అంతకుముందు వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి సార్ధపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ గారు కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.

ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు.

1ర్ బి. శ్రీనివాస్.

2అన జి. వెంకటేష్.

3తీన ఏ. ప్రియాంక.

రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు.

1ర్ మనోజ్ కుమార్.

2అన బి. శ్రీనివాస్.

3తీన డి. ప్రియాంక.

ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.